Happy Work Anniversary. 1St Year

షణ్ముఖ SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152




Good for Health
Best for Readers
THE POWER OF RK PEN



సంపుటి : 3 సంచిక : 7 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 07 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 7 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 07 January 2026 PAGES : 8 PRICE : 3/-


## ఉచిత ఇసుక పాలసీని సమర్థంగా అమలు చేయాలి: మంత్రి కొల్లు రవీంద్ర

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 06)



ఉచిత ఇసుక పాలసీని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర (ఖశీశ్రీశ్రీబ ఝుజఱఅంతీు) ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లాలో మైన్స్, జియాలజీ శాఖ పనితీరుపై కలెక్టరేట్ సమావేశమందిరంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇసుక తవ్వకం నుంచి రవాణా వరకు ఏపీ ఎస్ఎంఎస్ ద్వారా పూర్తిస్థాయి డిజిటల్ పర్యవేక్షణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. అధిక లోడ్, అక్రమ మైనింగ్, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక రవాణాలో బిల్లులు తప్పనిసరి అని, ప్రజల సంతృప్తి ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక లభ్యత, సరసమైన ధరలపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు.

## టారిఫ్‌లతో రూ.49.8 లక్షల కోట్లు ఆర్జించాం: ట్రంప్ ప్రకటన



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 06)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం టారిఫ్‌ల విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. టారిఫ్‌ల (సుంకాలు) ద్వారా తమ దేశానికి 600 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయం వచ్చిందని, త్వరలో మరిన్ని నిధులు రానున్నాయని ఆయన ప్రకటించారు. భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ.49.8 లక్షల కోట్లు. ఈ విధానం వల్ల దేశం ఆర్థికంగా బలపడటమే కాకుండా, జాతీయ భద్రత కూడా మెరుగుపడిందని ట్రంప్ వాదించారు. సుప్రీంకోర్టులో రానున్న కీలక తీర్పు నేపథ్యంలో మీడియా ఈ అంశాన్ని తక్కువ చేసి చూపుతోందని ఆయన ఆరోపించారు.తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ఆయన ఒక పోస్ట్ చేశారు. ―మేం టారిఫ్‌ల ద్వారా 600 బిలియన్ డాలర్లకు పైగా వసూలు చేశాం. -మిగతా 2లో

# మాతృభాషలో చదువుకుంటేనే రాణింపు

సాంకేతికత సాయంతో భాషను కాపాడుకోగలం

పిల్లలకు తెలుగుపై మమకారం, ప్రేమను పెంచాలి

'ఈనాడు'తో తెలుగు భాషాభివృద్ధికి రామోజీరావు చేసిన కృషిని జాతి మరవదు

తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్

మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 06)

ప్రపంచ తెలుగు మహాసభల పోస్టల్ కవర్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో గుంటూరు మేయర్ రవీంద్ర, సభల సమన్వయకర్త పి.రామచంద్రరాజు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్, గజల్ శ్రీనివాస్, తెలంగాణ స్టేట్ పోలీస్ కంప్లైంట్ అథరిటీ ఛైర్మన్ జస్టిస్ బులుసు శివశంకరరావు, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మాధవి, రెడ్డప్ప

'అమ్మభాషను మరిస్తే మనల్ని -మిగతా 2లో

## సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదు: షర్మిల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 06)



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీని నెరవేర్చకుండా నిరుద్యోగ యువతను ఘోరంగా వంచిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదని, యువతను దగా చేసిన ః దగా క్యాలెండర్ః, హామీని అపహాస్యం చేసిన ః జోక్ క్యాలెండర్ః అని ఆమె అభివర్ణించారు. సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదంటూ ట్వీట్ చేశారు.

ఆమె సోషల్ మీడియాలో స్పందిస్తూ, ―గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు జాబ్ క్యాలెండర్ పేరుతో యువత చెవుల్లో పూలు పెడితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా క్యాలీఫ్లవర్లు పెడుతోంది― అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2025 జనవరి 1న ఇస్తామన్న క్యాలెండర్ ఏమైందని, ఇప్పుడు రెండో ఏడాది కూడా దాని ఊసెత్తకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు ఉద్యోగాల పేరుతో ఆశ చూపి, భారీగా ఓట్లు దండుకుని, ఇప్పుడు వారి జీవితాలతో చెలగాటమాడటం ప్రభుత్వానికి తగదని హితవు పలికారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగ యువత జాబ్ క్యాలెండర్ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం ఉన్న ఆస్తులు అమ్ముకుని మరీ కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు ఫీజులు చెల్లిస్తున్నారని, ప్రభుత్వం నుంచి స్పష్టత లేక వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో కలిపి సుమారు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు అంచనా ఉందని, అయినా ప్రభుత్వం వాటి భర్తీపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని నిలదీశారు. -మిగతా 2లో

## 'దేశానికి స్వాతంత్ర్యం రావడమూ తన ఘనతే అనగలరు'



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 06)

"వైకాపా అధినేత జగన్‌ను ఇలాగే వదిలేస్తే.. దేశానికి తానే స్వాతంత్ర్యం తెచ్చానని, పోఖ్రాన్ అణుపరీక్షలు తన కుటుంబ ఘనతేనని, ఆపరేషన్ సిందూర్ వెనక తన వ్యూహాలు ఉన్నాయని కూడా చెబుతారు" అని తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. భోగాపురం విమానాశ్రయాన్ని జగన్ తెచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని 'ఎక్స్' వేదికగా సోమవారం ఆయన మండిపడ్డారు. ఎర్రబస్సు రాని ఊళ్లకు ఎయిర్‌పోర్టు ఎందుకని ఉత్తరాంధ్రను నాడు జగన్ హేళన చేశారని దుయ్యబట్టారు. నేడు కనీస నైతికత కూడా లేకుండా ఆయన చెబుతున్న డైలాగులు వెగటు పుట్టిస్తున్నాయని పేర్కొన్నారు.

## రాయలసీమకు జగన్ చేసిందేంటి? నిమ్మల రామానాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 06)

ఐదేళ్ల పాలనలో రాయలసీమకు ఏం చేశారో చెప్పే ధైర్యం జగన్‌కు ఉందా? అని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. పూర్తికాని ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారని విమర్శించారు. తెలుగు రాష్ట్రాల నదీ జలాల పంపిణీపై మంత్రి నిమ్మల ప్రజంటేషన్ ఇచ్చారు.

"ఐదేళ్ల జగన్ పాలనలో ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించారు. -మిగతా 2లో

## బస్సులు లేకపోతే సామాన్యులెలా ప్రయాణిస్తారు? సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 06)

దేశ రాజధాని దిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రత కొనసాగుతోన్న విషయం తెలిసిందే. దిల్లీలో వాయు కాలుష్యంపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధానిలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి బస్సులు, ట్రక్కులే కారణమని చెప్పడం చాలా సులువని.. కానీ, వాటిని నిలిపివేస్తే సామాన్య ప్రజలు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది. కాలుష్యం ప్రస్తావన వచ్చినప్పుడల్లా రైతులను నిందించడం సరికాదంటూ వ్యాఖ్యానించింది. ఈ సమస్యపై ఊహలకు బదులు శాస్త్రీయ ఆధారాలు సమర్పించాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ను ఆదేశించింది.

బస్సులు, ట్రక్కులు, పంట వ్యర్థాల దహనం తదితర కారణాల వల్ల దిల్లీలో కాలుష్య సమస్య తీవ్రమవుతోందని అధికారులు నివేదికలో పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కొవిడ్ సమయంలో రైతులు పెద్ద మొత్తంలో పంట వ్యర్థాలను తగలబెట్టినప్పటికీ దిల్లీలో కాలుష్య సమస్య రాలేదని సుప్రీం కోర్టు ప్రస్తావించింది. ప్రస్తుత కాలుష్యానికి పంట వ్యర్థాల దహనం, వాహనాలు మాత్రమే కాకుండా ఇంకా సంక్లిష్టమైన కారణం ఉండొచ్చని అభిప్రాయపడింది. ఈ సమస్యకు గల ప్రధాన కారణాన్ని గుర్తించగలిగారా? అని అధికారులను ప్రశ్నించింది. కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ -మిగతా 2లో

## మిల్లర్లు దోపిడీ చేస్తే ఫిర్యాదు ఇవ్వండి: మంత్రి నాదెండ్ల మనోహర్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 06)

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లు అదనపు తూకం పేరిట దోపిడీకి పాల్పడితే రైతులు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల -మిగతా 2లో

# భాష రక్షణకు పోరుబాట



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 06)

తెలుగు భాషను పరిరక్షించుకోవడానికి ప్రజాభిమానులు, భాషాభిమానులు రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన అవసరముందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టం చేశారు. 'ప్రపంచీకరణ, గేట్ ఒప్పందాల పేరుతో మళ్లీ దేశంలోకి ఆంగ్ల భాష ప్రవేశిస్తోంది. విద్య, వ్యాపార, కార్మిక రంగాల్లో శక్తులన్నింటినీ ఇది ఎంతో ప్రభావితం చేస్తోంది. మాతృభాషలో చదువుకోలేని దుస్థితి తెలుగు రాష్ట్రాల్లో ఉంది. ఆంగ్ల భాష ప్రభావంతో మన దేశాన్ని మార్కెట్‌గా మార్చి దోచుకుంటున్నారు. వీటి నుంచి విముక్తి చేయకపోతే మనం మళ్లీ బానిసలైపోయే ప్రమాదం ఉంది. దీనిపై దీర్ఘకాలికంగా పోరాటం చేయాలి. రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో పనిచేయాలి. మేం ఏ భాషకూ వ్యతిరేకం కాదు. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిది. బడుగు, బలహీనవర్గాలకు, కులాలు, మతాలు ప్రాంతాలకు వ్యతిరేకం కాదు. తెలుగు భాష గొప్పదనాన్ని మాత్రమే కాపాడమని కోరుతున్నా' అని పేర్కొన్నారు. మూడో ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు.

**జీవో 85తో తెలుగుకు దూరమయ్యే పరిస్థితి** : 'రాష్ట్రంలో గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 85 ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు భాషలో చదువుకోవడానికి వీల్లేని పరిస్థితి నెలకొంది. దీనిపై అప్పటి ప్రభుత్వం వేసిన అప్పీలు సుప్రీంకోర్టులో ఉంది. దీన్ని ఉపసంహరించుకోవాలని రెండేళ్లుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ఇంతవరకు కార్యాచరణ లేదు. ఈ పిటిషన్ వెనక్కి తీసుకుంటే తెలుగు భాషకు ఎంతో మేలు చేసిన వారవుతారు. తెలుగు భాషలో చదువుకుంటే ఉద్యోగాలు రావనే విషప్రచారాన్ని -మిగతా 2లో

## రైతుల భద్రతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 6)**

గత వైసిపి పాలనలో జగన్‌రెడ్డి రైతులను, ప్రజలను నిలువుగా ముంచారని మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేవరాజు గట్టు గ్రామంలో సర్పంచి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో జామ్ సుందరం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతుల తాతల ఆస్తి, పత్రాలు పాసు పుస్తకాలు కుల ఆదాయ ఇంటి పట్టాలపై రాజముద్రను తొలగించి జగన్ రెడ్డి ఫోటోలను ముద్రించాలన్నారు. దీనిపై ప్రజలు రైతులు ఆందోళన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి ఫోటోను తొలగించి రాజముద్రలతో అన్ని పత్రాలను జారీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాట ప్రకారం రాజముద్రతో పాస్ పుస్తకాలను అందజేస్తున్నామన్నారు. ఒకపక్క అభివృద్ధి మరొక పక్క ప్రజా సంక్షేమానికి కట్టుబడి కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం








**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 6)**

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మంగళవారం క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం నిర్వహించారు. అనంతరం కళాశాల నుండి అంబేద్కర్ బొమ్మ కూడలి వరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. తర్వాత ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, ఎయిడ్స్‌ను నిర్మూలిద్దాం, నాట్ మీ బట్ యు అనే ఎన్ఎస్ఎస్ స్లోగన్స్‌తో అంబేద్కర్ బొమ్మ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పిఓ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 6)**

వ్యక్తి అదృశ్యమైన సంఘటన పై కేసు నమోదు చేసినట్లు యర్రగొండపాలెం ఎస్ఐ పి చౌడయ్య మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు యర్రగొండపాలెం గ్రామానికి చెందిన పి గోవిందులు ఈ నెల 4వ తేదీ శనివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి కనిపించడం లేదు. ఎంత వెతికినా ఎక్కడా ఆచూకీ దొరకకపోవడంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చౌడయ్య తెలిపారు.

### మొదటి పేజీ తరువాయి

## టారిఫ్‌లతో రూ.49.8 లక్షల కోట్లు ఆర్జించాం: ట్రంప్ ప్రకటన

కానీ ఫేక్ న్యూస్ మీడియా దీని గురించి మాట్లాడటానికి ఇష్టపడటం లేదు. ఎందుకంటే వారు మన దేశాన్ని ద్వేషిస్తారు, అగౌరవపరుస్తారు. సుప్రీంకోర్టులో రానున్న అత్యంత కీలకమైన టారిఫ్‌ల నిర్ణయాన్ని ప్రభావితం చేయడానికే మీడియా ఇలా చేస్తోంది అని ట్రంప్ ఆరోపించారు. టారిఫ్‌ల వల్లే అమెరికా మునుపెన్నడూ లేనంతగా ఆర్థికంగా, జాతీయ భద్రతాపరంగా బలంగా ఉందని, ప్రపంచంలో గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2025 జనవరిలో అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రంప్, ఆయన బృందం టారిఫ్‌లను జాతీయ భద్రత, విదేశాంగ విధాన సాధనంగా ఉపయోగించడం ప్రారంభించడం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రపంచంలోని పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై భారీ సుంకాలు విధించారు. ముఖ్యంగా భారత ఉత్పత్తులపై 50 శాతం టారిఫ్ విధించారు. ఈ నేపథ్యంలో భారత్ తన ఎగుమతుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోందని 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' పత్రిక ఒక కథనంలో పేర్కొంది. అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, ఇతర దేశాలకు ఎగుమతులను విస్తరించేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోందని, ఈ విధానం రానున్న రోజుల్లో మరింత వేగవంతం కానుందని ఆ కథనం హైలైట్ చేసింది. భారత్‌కు అమెరికా అతిపెద్ద ఎగుమతి మార్కెట్ గా ఉంది. మన దేశ మొత్తం వస్తు ఎగుమతుల్లో దాదాపు 18 శాతం అమెరికాకే వెళుతున్నాయి. గార్మెంట్స్, లెదర్ ఉత్పత్తులు వంటివి ఇందులో ప్రధానమైనవి. అయితే, వ్యవసాయం, డెయిరీ వంటి సున్నితమైన రంగాల్లో అమెరికా ఉత్పత్తులకు ద్వారాలు తెరిచే విషయంలో భారత్ దృఢమైన వైఖరితో ఉండటంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరడంపై సందేహాలున్నాయి.

## సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదు: షర్మిల

ఃఇదిగో, అదిగోః అని ఊరించడం మానుకుని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని రాష్ట్ర నిరుద్యోగుల పక్షన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం విఫలమైతే, కాంగ్రెస్ పార్టీ యువత పక్షన నిలబడి పోరాడుతుందని హెచ్చరించారు.

## బస్సులు లేకపోతే సామాన్యులెలా ప్రయాణిస్తారు?: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

చేయాల్సిన అవసరముందని అధికారులకు సూచించింది. ముందుగా కాలుష్యానికి గల ప్రధాన కారణాలను గుర్తించి.. తర్వాత దాన్ని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనాలని ఆదేశించింది. కాలుష్య నివారణ చర్యలపై ప్రజల్లోనూ అవగాహన కల్పించాలని సూచించింది. ఇదీ చదవండి: టీవీకే అధినేత విజయ్‌కు సీబీఐ నోటీసులు.

## రాయలసీమకు జగన్ చేసిందేంటి?: నిమ్మల రామానాయుడు

సాగునీటి రంగానికి వైకాపా సర్కారు ఎంత ఖర్చు చేసిందో చెప్పలేని పరిస్థితి. రాయలసీమపై నిజంగా జగన్‌కు ప్రేమ ఉంటే ప్రాజెక్టులపై ఎందుకు ఖర్చు చేయలేదు? వైకాపా ఐదేళ్ల పాలనలో ఇసుక మాఫియా రాజ్యమేలింది. గోరకల్లు రిజర్వాయర్ ప్రమాదంలో ఉందని.. మరమ్మతులకు నిధులు అడిగితే జగన్ పట్టించుకోలేదు. అధికారులు మొరపెట్టుకున్నా రూపాయి కూడా ఇవ్వలేదు. ఆఖరికి పులివెందులకు నీళ్లు వెళ్లాలన్నా గోరకల్లులో ఉంటేనే వస్తాయి. దీనికి పైసా ఖర్చు చేయని ఆయన.. మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా? రాయలసీమ బిడ్డలపై ప్రేమ ఉంటే.. ప్రాజెక్టు కొట్టుకుపోతే పట్టించుకోరా? కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయి. అవుకు రిజర్వాయర్‌కు మరమ్మతులు చేస్తున్నాం" అని మంత్రి నిమ్మల తెలిపారు.

## మిల్లర్లు దోపిడీ చేస్తే ఫిర్యాదు ఇవ్వండి: మంత్రి నాదెండ్ల మనోహర్

మనోహర్ సూచించారు. అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా సోమవారం శ్రీకాకుళం నగరంలోని డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేశారు. గార మండలం రామచంద్రపురం వద్ద ఓ మిల్లును తనిఖీ చేసి ధాన్యం సేకరణపై వివరాలు ఆరా తీశారు. రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన సభలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతుల్ని ఇబ్బందులకు గురి చేసిందని.. రూ.1,674 కోట్ల మేర బకాయిలు పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిని చెల్లించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్ సీజన్‌లో 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.9,300 కోట్లు జమ చేశామన్నారు. పట్టణ ప్రాంతాల్లోని రేషన్ దుకాణాల్లో కిలో గోధుమ పిండి రూ.20కే అందిస్తున్నామని.. వీలైనంత త్వరగా ప్రతి గ్రామంలోనూ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**మిల్లు నిర్వహణపై సమగ్ర విచారణకు ఆదేశం**

శ్రీకాకుళం గ్రామీణ మండలం చింతాడ గ్రామంలో చిట్టెమ్మ రైస్‌మిల్లును మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించి ట్రక్ షీట్ల కంటే ధాన్యం తక్కువ ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. మిల్లు నిర్వహణలో లోపాలను గమనించి యాజమాన్యంపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని.. మిల్లును సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట పౌర సరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీరావు తదితరులు ఉన్నారు.

## భాష రక్షణకు పోరుబాట

ప్రజల మెదళ్లలో నుంచి తీసివేయడంలో విఫలమయ్యాం. ఇది తొలగిపోయేలా వారిని మరింత చైతన్యపరచాలి. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన జపాన్, చైనా, రష్యా, జర్మనీ తదితర దేశాలు తయారు చేస్తున్న యంత్ర సామగ్రిపైన ఆ దేశ భాషే ఉంటుంది. ఇలా తప్పనిసరిగా ఆ దేశ భాషను నేర్చుకునే పరిస్థితి కల్పించారు.

**ఆంగ్లభాషలోకి ప్రవేశించడమంటే పరాయీకరణకు గురవుతున్నట్లే..**

భాషకు భావ వ్యక్తీకరణే కాదు.. సామాజిక స్వరూపం, సాంస్కృతిక ప్రాభవం ఉన్నాయి. మనిషికి భాషతో జీవిస్తున్న ప్రాంతానికి, సమాజానికి సజీవమైన సంబంధాలున్నాయి. వీటికి సంబంధం లేని పరాయి భాష (ఆంగ్లం)లో ప్రవేశించడమంటే తెలియకుండానే మనం పరాయీకరణకు గురవుతున్నట్లు. మాతృభాష లేని జాతి ఎక్కడా ఉండదు. భాష అంతరిస్తే జాతి అంతరించినట్టే. మన భాషను మనం ప్రేమించడం మౌలిక బాధ్యత. ప్రజలు మాట్లాడే తెలుగు భాషను పనిగట్టుకుని బతికించాల్సిన అవసరం లేదు. ప్రస్తుత విద్యావిధానం, పారిశ్రామిక, వ్యాపార రంగంలోని శక్తులు భాషపై దాడి చేస్తున్నాయనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

## మాతృభాషలో చదువుకుంటేనే రాణింపు

మనం కోల్పోయినట్లే. ఉపాధి కోసం ఇంగ్లిష్ అవసరమే. కానీ మాతృభాషలో చదువుకున్న వారే అత్యున్నతంగా రాణిస్తారనే విషయం గుర్తుంచుకోవాలి. అందుకే పిల్లలకు తెలుగుభాషపై మమకారం పెంచాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. 'సాంకేతికత వల్ల మన భాషను కాపాడుకోవడం రాబోయే రోజుల్లో చాలా సులభమవుతుంది. తెలుగులో మాట్లాడితే తెలుగులోనే సమాధానం ఇచ్చే యాప్‌లు వచ్చాయి. టైప్ చేయడం తెలియని వారు కూడా ఈ సాంకేతికత ఉపయోగించుకునే పరిస్థితి వస్తుంది. అలాంటి సాంకేతికతలో మనం, మన భాష మనుగడ సాధించాలి' అని చెప్పారు. గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలు చివరిరోజు సోమవారం నిర్వహించిన సభలో సీఎం ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సభల కోసం తపాలాశాఖ రూపొందించిన ప్రత్యేక కవర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించి గోవా గవర్నర్ పి.అశోక్‌గజపతిరాజుకు అందజేశారు. అనంతరం సభలో సీఎం మాట్లాడారు."దేశంలో హిందీ తర్వాత ఎక్కువ రాష్ట్రాల్లో మాట్లాడే భాష తెలుగు. అలాంటి మాతృభాష మన మూలాలకు సంకేతం, సంస్కృతికి వారధి. మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు పెద్దఎత్తున జనం రావడం సంతోషంగా ఉంది. మాతృభాషకు ఇచ్చే గౌరవ వందనమే ఈ సభలు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన ఎన్టీఆర్ పేరుతో వేదిక ఏర్పాటు చేయడం హర్షణీయం. తెలుగుకు ఘన చరిత్ర ఉంది. వందల భాషలు ఉన్నా మన దేశంలో ఆరింటికి మాత్రమే ప్రాచీన హోదా లభిస్తే, అందులో తెలుగు ఉండటం మనందరికీ గర్వకారణం. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత తెలుగు ఎక్కువగా మాట్లాడుతున్నారు. ప్రపంచంలో పదికోట్ల మంది తెలుగు మాట్లాడుతుంటే, ఈ సభలకు 40 దేశాల నుంచి ప్రతినిధులు రావడం హర్షించదగ్గ విషయం. ఇలాంటి సభలు తెలుగు భాష పరిరక్షణ, గొప్పతనాన్ని చాటేందుకు ఉపయోగ పడతాయి.

ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై ఆకట్టుకున్న కళాకారుల నృత్యప్రదర్శన

**తెలుగు వెలుగులకు వారే కారణం**

తెలుగు రచనలంటే మనకు గుర్తొచ్చేది ఆదికవి నన్నయ మహాభారతం. కవిత్రయం నుంచి అష్టదిగ్గజాల వరకు గురజాడ నుంచి శ్రీశ్రీ, దాశరథి వరకు ఎందరో మహానుభావులు భాషాభివృద్ధికి కృషి చేశారు. పోతన భాగవతం, శ్రీనాథుడు భీమఖండం.. అన్నమయ్య, రామదాసు, వెంగమాంబ, మొల్ల భక్తిమార్గంలోనూ తెలుగుకు వన్నె తెచ్చి విశ్వవ్యాప్తం చేశారు. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డి, రావూరి భరద్వాజ.. జ్ఞానపీఠ్ అవార్డులతో ఖ్యాతి పెంచారు. గ్రాంథిక భాషగా ఉన్న తెలుగును వ్యవహారికంగా మార్చిన గిడుగు కృషిని మరువలేం. తెలుగువారిని మదరాసీలని పిలుస్తున్న కాలంలో నేను తెలుగువాణ్ని, నాది తెలుగుదేశం అంటూ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. దేశంలో మొట్టమొదటిసారి భాషాప్రయుక్త రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు. రెండు తెలుగు రాష్ట్రాలను కలిపేందుకు పదవిని త్యాగం చేసిన బూర్గుల కృష్ణారావు ఎప్పుడూ గుర్తుంటారు. 'ఈనాడు' పత్రిక ద్వారా తెలుగుభాష కోసం కృషి చేసిన రామోజీరావును తెలుగుజాతి మరవదు. దేశంలో ఆర్థిక సంస్కరణలు తెచ్చిన పీవీ నరసింహారావు మన తెలుగువారే. నికోలస్ ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని గుర్తించినా, తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి తెలుగు తియ్యదనాన్ని కీర్తించినా అది మన అమ్మభాష ఘనతే. దేశభాషలందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవరాయలు మాట మనం గుర్తుంచుకోవాలి. తెలుగుభాషా పరిరక్షణతో మన జాతి ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి' అని చంద్రబాబు కోరారు.

**ఆయనది ఆత్మగౌరవం.. నాది ఆత్మవిశ్వాసం..**

ఎన్టీఆర్ ఆత్మగౌరవాన్ని ప్రబోధిస్తే.. నేను ఆత్మగౌరవంతో సమానంగా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లమని పిలుపునిచ్చా. ఆ ఒక్క పిలుపుతో ఏ రాజకీయ నాయకుడికీ ఇవ్వనంత గౌరవాన్ని నాకు ఇచ్చారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా పనిచేయగలిగా. జీవితాంతం తెలుగువారికి రుణపడి ఉంటా. తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయి. తెలుగుజాతి అభివృద్ధికి నేను కృషి చేస్తా. ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన వ్యక్తి పీవీ నరసింహారావు అయితే.. ఆ రోజుల్లో ఐటీని అందిపుచ్చుకున్న ఘనత తెలుగుజాతిదే. అన్ని దేశాల్లో జనాభా తగ్గి వృద్ధులు పెరుగుతుంటే.. మన దేశంలో 2047 వరకు యువశక్తితో అలరారనుండటం గొప్ప విషయం. భారతదేశం అన్నింటా ముందుండాలన్న విజన్‌తో అడుగేస్తున్న సమర్థ నాయకుడు నరేంద్రమోదీ. ప్రపంచంలో ఎక్కడైనా తెలుగుజాతి నంబర్‌వన్‌గా ఉండాలన్నది నా సంకల్పం' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 6)**

స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నం ప్రసాద్, టిడిపి నాయకులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి రాంబాబు, గొల్లపూడి సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, కూనంనేని లోకేష్ తదితరులు హాజరై క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ క్రికెట్ పోటీలను కమిటీ సభ్యులు యడ్లపల్లి సురేష్, గొల్లపూడి తిరుమల,



పారెళ్ళ శ్రీనివాసరావు, గొల్లపూడి సుమంత్ క్రికెట్ టోర్నమెంట్ ను పర్యవేక్షిస్తున్నారు. ఈరోజు ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఈనెల 17వ తారీకు వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి ఎన్టీఆర్ వర్ధంతి రోజున ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మొదటి బహుమతిగా రూ.1లక్ష, రెండవ బహుమతిగా రూ.50వేలు, మూడో బహుమతిగా రూ.25 వేల రూపాయలతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్రికెట్ పోటీలను నిర్వహించడానికి సహకారం అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, చీమకుర్తి పట్టణ ప్రముఖులకు ఈ సందర్భంగా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



## గ్యార రవిని అభినందించిన కలెక్టర్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 6)

చీరాల పట్టణానికి చెందిన ప్రముఖ హస్తకళాకారుడు గ్యార రవి స్వయంగా కలెక్టర్ బొమ్మను రూపొందించిన ప్రత్యేక పెయింటింగ్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌కి అందించారు. కళాకారుడి ప్రతిభను గమనించిన కలెక్టర్ అభినందనలు తెలిపారు. అంతే కాక, కళారంగంలో మరింతగా కొనసాగే ప్రయత్నాలకు ప్రోత్సాహకరమైన సూచనలను ఇచ్చారు.

# రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### స్పెషల్ సిఎం డి సాయిప్రసాద్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 6)

రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్ స్పెషల్ సి ఎస్ డి సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం రెవెన్యూ క్లినిక్స్ మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, మ్యుటేషన్లు, ల్యాండ్ క్లాసిఫికేషన్, జీరో నంబర్ ఖాతాలు, జీరో ఎక్స్టెంట్ ఖాతాలు, జాయింట్ ఎల్పిఎంలు, రీ సర్వే, వెబ్ల్యాండ్ పోర్టింగ్, వాటర్ ట్యాక్స్, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీఎల్ఏ, స్పెషల్ సిఎస్ జయలక్ష్మితో కలిసి స్పెషల్ సిఎస్ సాయిప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్య పరిష్కారం కాని యెడల ఎందువలన సమస్య పరిష్కారం కాలేదో సంబంధిత అర్జీదారునికి అర్థమైలా వివరించేలా చూడాలన్నారు. జిల్లాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం పటిష్టంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రెవిన్యూ దస్త్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ, రీ సర్వే, ఆర్ఓఆర్ పట్టాల సమస్యల పరిష్కారం, ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల నుంచి వస్తున్న స్పందన, అభిప్రాయాలు అనుకూలంగా ఉండేలా అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఒంగోలు జిల్లా క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిడి గౌస్ భాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార పిచ్చితోనే పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో

### పబ్లిసిటీ కోసం రూ.22 కోట్ల ప్రజాధనం వృధా

### రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 6)

ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి ఫొటోను ముద్రించారని మంత్రి ఆరోపించారు. పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేయడం కోసం వైసీపీ ప్రభుత్వ పెద్దలు సుమారు రూ. 22 కోట్ల ప్రజాధనాన్ని అనవసరంగా ఖర్చు చేశారని మండిపడ్డారు. మంగళవారం ప్రకాశం జిల్లా జే పంగులూరు మండలం చందలూరు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులకు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నమైన రాజముద్రతో ఉన్న నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని ప్రారంభించిందన్నారు. కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పాస్ పుస్తకాలు రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌తో అత్యంత పారదర్శకంగా రూపొందించినవని వివరించారు. గత ప్రభుత్వ పెద్దలు చేసిన తప్పులను సరిదిద్ది, ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి స్పష్టం చేశారు. నూతన పాస్ పుస్తకాల పంపిణీ సమయంలో పట్టాదారుల వివరాలు తప్పుగా నమోదైతే వాటిని తక్షణమే సరిచేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. తహసీల్దార్ల లాగిన్ ద్వారా లబ్ధిదారుల ఆధార్‌తో పాటు ఇతర వివరాలను పరిశీలించి, పాస్ పుస్తకాలలో ఉన్న తప్పులను అక్కడికక్కడే సరిదిద్దే విధంగా ఏర్పాట్లు చేశామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

**ఇచ్చిన హామీ నెరవేర్చిన మంత్రి గొట్టిపాటి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా గతంలో

(తరువాయి 4లో...)

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**

# ప్రజలకు మెరుగైన వసతుల కల్పన పై దృష్టి సారించాలి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 6)





జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వసతుల కల్పన పై దృష్టి సారించడంతో పాటు మున్సిపాలిటీలకు ఆదాయం పెరిగేలా సంబంధిత మున్సిపల్ కమీషనర్లు వినూత్నమైన ఆలోచనలతో ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి డిఆర్డిఎ, మెప్మా, జిఎస్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతిపై సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపల్ ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య నిర్వహణ, మురుగుకాలువల పూడికతీత, మంచినీటి సరఫరా వంటి సేవల పై మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు మున్సిపాలిటీల ఆదాయం పెరిగేలా వినూత్నమైన ఆలోచనలతో ముందుకు పోవాలన్నారు. పార్కులను అభివృద్ధి చేయడం, జీవనోపాధి మెరుగయ్యేలా యూనిట్స్ ను మంజూరు చేయడం, స్మార్ట్ స్ట్రీట్స్‌ను ఏర్పాటు చేయడం, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి బ్యాంక్ లింకేజి మంజూరు చేయడం వంటి కార్యక్రమాలను నిర్దిష్టమైన ప్రణాళికలతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సేవలు, కార్యక్రమాల అమలు తీరు ప్రజలు సంతృప్తి చెందేలా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. వన్ ఆఫీసర్ - వన్ ఇన్‌స్టిట్యూట్‌లో భాగంగా అధికారులు వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలను కూడా సందర్శించి విద్యార్థులతో మాట్లాడటంతోపాటు ఆ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, టాయిలెట్స్ నిర్వహణపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో జిఎస్డబ్ల్యూఎస్ ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలను పటిష్టంగా అమలు అయ్యేలా పర్యవేక్షించాల్సిన భాధ్యత ఎంపిడిఓలపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పన లక్ష్యంగా నిర్దేశించిన ఉపాధి హామీ పథకం పటిష్టంగా అమలు జరిగేలా పర్యవేక్షించడంతో పాటు తమ పరిధిలోని సచివాలయాలను తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. స్త్రీ నిధి పథకం కింద మంజూరైన రుణాలకు సంబంధించి లోన్ రికవరీలపై అలాగే పంచాయతీల పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి పన్నుల డిమాండ్ కలెక్షన్ పై కూడా (తరువాయి 4లో...)

# తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 6)



కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు, సతీమణి సౌజన్య, కుమారులు అవినాష్, సందీప్‌లు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల పై శ్రీనివాసుడి చల్లని చూపులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వామిని కోరుకున్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రగతిని సాధించాలని ప్రార్థించారు. (తరువాయి 4లో...)



# రైతుల సాధక బాధలు పట్టించుకుంది

### ఎన్డీఏ ప్రభుత్వం మాత్రమే

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జనవరి 6)

రైతుల సాధక బాధలు పట్టించుకుంది ఎన్డీఏ ప్రభుత్వం మాత్రమేనని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ఇరసల గుండం, నాగంపల్లి గ్రామాలలో మీ భూమి - మీ హక్కు ద్వారా రైతులకు అందించే నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులకు చెందిన భూముల పాస్



పుస్తకాల పై జగన్ రెడ్డి బొమ్మ ముద్రించారన్నారు. చివరకు సరిహద్దు రాళ్ల మీద కూడా జగన్ బొమ్మ ముద్రించారన్నారు. దీంతో రైతులు అభద్రతా భావానికి లోనయ్యారన్నారు. దానిని సరి చేయడానికి కూటమి ప్రభుత్వం రాజముద్రతో ఇప్పుడు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. మండలంలో రిలయన్స్ సంస్థ రూ.3000 కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. దీంతో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి (తరువాయి 4లో...)

# ప్రచార పిచ్చితోనే పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో







మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చందలూరు పాఠశాలను సందర్శించారు. ఆ సమయంలో మధ్యాహ్న భోజనం బయట ఆవరణలో కూర్చొని తినడం ఇబ్బందిగా ఉందని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. భోజనం కోసం ప్రత్యేక డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. విద్యార్థుల అభ్యర్థనకు స్పందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ. 35 లక్షలు కేటాయించి, పనులు ప్రారంభింపజేశారు. నేడు చందలూరు పర్యటనలో భాగంగా జడ్పీ హైస్కూల్‌లో నిర్మించిన భోజనశాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారం భోజనశాలను ఏర్పాటు చేసినందుకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు విద్యార్థిని, విద్యార్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

**విద్యార్థులకు 373 సైకిళ్ల పంపిణీ :** రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను కూడా కూటమి ప్రభుత్వం ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేసిందని ఆయన పేర్కొన్నారు. జే.పంగలూరు మండలం చందలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ మెయినాబాద్, అసిస్ట్, ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థల ఆర్థిక సహకారంతో మొత్తం 373 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఇప్పటి వరకు సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ సుమారు 600కు పైగా సైకిళ్లను విద్యార్థులకు అందించినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

## రైతుల సాధక బాధలు పట్టించుకుంది

ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి రామిరెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.





## డ్వాక్రా సంఘాలలో ఉన్న ప్రతి మహిళకు బాంక్ లింకేజ్ ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 6)**

డ్వాక్రా సంఘాలలో ఉన్న మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ నందు డి ఆర్ డి ఏ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఉద్యాన పశుసంవర్తక శాఖల అధికారుల తో బ్యాంకు లింకేజీ, ఉన్నతి, శ్రీనిధి, బీసీ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలు, బీసీ, ఎస్ సి, ఎస్టి సంక్షేమం శాఖల ద్వారా అందజేసే ఉపకార వేతనాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలలో ఉన్న మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డీఏ అధికారులను ఆదేశించారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను డి ఆర్ డి ఏ ద్వారా మహిళ సంఘాలకు అందజేయాలన్నారు. బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, ఉన్నతి పథకాలకు సంబంధించి లక్ష్యాలను పూర్తి చేసి సంఘములో ఉన్న ప్రతి మహిళ లక్ష్యాధికారిని చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు.బ్యాంక్ లింకేజీ ద్వారా జిల్లాలో మహిళ సంఘాల కు రూ.1289.35 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 4714 సంఘాల కు రూ.592.69 కోట్లు అందజేయడం జరిగిందని, ఉన్నతి పథకం ద్వారా 1450 సంఘాలకు 8 కోట్లు లక్ష్యం కాదా ఇప్పటివరకు 712 సంఘాలకు 4.23 కోట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. పీఎం ఎఫ్ఎంఈ పథకము ద్వారా 2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను 18 మంది మహిళలకు రూ. 95 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ జి జి కార్ట్ ద్వారా 8 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని, పీఎం ఈజిపి పథకం ద్వారా 27 మందికి రూ. 84 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బ్యాంకు లింకేజీ, పీఎంఎఫ్ పి ఎం ఈ,పి యం జి పి పథకాల కు సంబంధించి మండల వారీగా నివేదిక అందజేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బీసీ, ఎస్సీ, కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్షలను పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థికి సంబంధించి ఉపకార వేతనాలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వారికి అందేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డిఆర్డిఏ పిడి రవన్న బీసీ సంక్షేమ సాధికారత అధికారిని శివలీల, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, సాధికారత అధికారి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పట్టాల పంపిణీ

## పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 6)**

రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను ఉదయం శివాపురం గ్రామంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మీ భూమి - మీ హక్కు కార్యక్రమమును ప్రతిష్టత్మకముగా చేపట్టారు. దీనిలో భాగంగా మార్కాపురం మండలం, శివరాంపురం గ్రామ ఇలాకాలో గల భూములుకు గాను ఆయా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శివరామిరెడ్డి, తహసీల్దార్ కె చిరంజీవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ నాసర్‌రెడ్డి, సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు, గ్రామ రెవెన్యూ అధికారి స్వాతి, ఇతరులు పాల్గొన్నారు.

## రైతులకు పాస్ పుస్తకాల విషయంలో విముక్తి లభించింది

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 6)**

రైతులకు పాస్ పుస్తకాల విషయంలో విముక్తి లభించిందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని రామచంద్రపురం గ్రామంలో జరిగిన మీ భూమి - మీ హక్కు నూతన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల పాసుపుస్తకాల పై జగన్‌రెడ్డి తన బొమ్మ ముద్రించుకున్నాడని, చివరకు సరిహద్దు రాళ్ల పై కూడా జగన్ తన బొమ్మలు ముద్రించుకొని రైతులకు కంటికి పై కునుకు లేకుండా చేశారన్నారు. దాని నుంచి విముక్తి చేయడానికి, ప్రజలకున్న అభద్రతాభావం తొలగించడానికి కూటమి ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చిరంజీవి, మార్కాపురం ఏఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన తహసీల్దార్



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 6)**

మండలంలోని జెడ్ మేకపాడు గ్రామంలో మంగళవారం పట్టాదారు పాసు పుస్తకాలను తహసిల్దార్ వి పుల్లారావు రైతులకు అందజేశారు. పుల్లారావు మాట్లాడుతూ రైతులకు క్యూఆర్ కోడ్‌తో కలిగిన రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులకు భూ సమస్యలను రీ సర్వే ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివ, సర్వేయర్, డిటి నరసయ్య, వీఆర్వో హరిబాబు, గ్రామ నాయకులు మాధవరావు, సన్నమూరి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ







**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 6)**

చీమకుర్తి మండల పరిధిలో రీ-సర్వే పూర్తయిన గ్రామాలకు వచ్చియున్న పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. మండల పరిధిలోని పిడతలపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు, గుండువారి లక్ష్మిపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సభ నిర్వహించి చీమకుర్తి మండల తహశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య ప్రభుత్వ రాజముద్రతో గల నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య, గ్రామ రెవిన్యూ అధికారులు సుబ్బారావు, చంద్రశేఖర్, బాబురావు, పిడతలపూడ , జి యల్ పురం గ్రామ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వసతుల కల్పన పై దృష్టి సారించాలి

మండల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. సంక్షేమ హాస్టల్స్ ను మండల అధికారులు తరచూ సందర్శించి నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, సిపిఓ సుధాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఇఓ చిరంజీవి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మానాయక్, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి శ్రీ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు



## ప్రపంచ తెలుగు మహాసభలలో రియల్ హీరో కొమ్ము దానయ్య

### గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కొమ్ము దానయ్య



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 6)**

మండలంలోని కంకణాలపల్లె గ్రామానికి చెందిన సమాజపు ప్రభావితుడు, యువ చైతన్యపు ప్రేరణకారుడు, యువ రచయిత, రియల్ హీరో కొమ్ము దానయ్య ఆంధ్ర సారస్వత పరిషత్తు ,ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 2026 జనవరి 3, 4, 5 తేదీలలో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ, గుంటూరు-అమరావతిలో నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో ఆహ్వానం మేరకు శ్రీ జాషువా, కరుణశ్రీ వేదిక పై తెలుగు తల్లికి సహస్ర కవితా నీరాజనం 'కవి సమ్మేళనంలో పాల్గొని' ఒక్క అడుగు.. అనే శీర్షికతో విలువైన, విప్లవాత్మకమైన, ప్రేరణాత్మకమైన,ప్రభావితమైన భావాత్మకమైన, సందేశాత్మకమైన, సంచలనమైన, కవిత్వాన్ని కవి సమ్మేళనంలో పాల్గొని, ప్రదర్శించగా అక్కడి అందరి ప్రశంసలు అందుకొని తెలుగు కీర్తిని దశ దిశల వ్యాపించేలా చేసిన యువ రచయిత రియల్ హీరో కొమ్ము దానయ్యను అభినందిస్తూ సన్మానం చేసి అభినందన ప్రశంస పత్రశీ, మెడలును వివిధ ప్రముఖులు మరియు పలుమార్లు ప్రపంచ రికార్డులు అందుకున్న ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు సంతోషించారు. స్నేహితులు, పిల్లలు,యువకులు అభిమానులు రియల్ హీరో కొమ్ము దానయ్యను నువ్వు నిజంగానే రియల్ హీరో అని పొగడగా, ప్రపంచ వేదికపై కంకణాలపల్లె పేరును మారు మ్రోగేలా నిలబెట్టినందుకు గ్రామ ప్రజలందరూ రియల్ హీరో కొమ్ము దానయ్యను అభినందించి, అభిమానించసాగారు.

# రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 6)**

రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పిట్టలవానిపాలెం సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూమల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని కలెక్టర్ తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలపై ఆరా తీశారు. మంగళవారం ఆ కార్యాలయంలో జరిగిన ఎనిమిది రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్‌లో సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించారు. స్లాట్ బుకింగ్, ఆధార్ అనుసంధానంతో డాక్యుమెంట్ల నిక్షిప్తం చేసే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. భూమి మార్కెట్ ధర, ప్రభుత్వ విలువను తెలుసుకొనేందుకు నిజాంపట్నం మండలం మంచి వచ్చిన శ్రీనివాసరావుతో కలెక్టర్ మాట్లాడారు. ఆముదాలపల్లి గ్రామంలో భూమి మార్కెట్ విలువను తెలుసుకోవడానికి రూ.50లను చలానా కట్టినట్లు కలెక్టర్ కు సదరు వ్యక్తి వివరించారు. చలానా ఆధారంగా ఆన్ లైన్ నుంచి జారీ చేసిన ఆ భూమి మార్కెట్ ధర ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం పోర్టల్ ద్వారా జరిగే క్రయవిక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సదరు పట్టా భూముల డాక్యుమెంట్ల ధ్రువీకరణ ప్రక్రియ, అమ్మకందారులు, కొనుగోలుదారుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన, వారి వేలి ముద్రలు, ఐరిష్ నిక్షిప్తం చేసే విధానాలను ఆయన పరిశీలించారు. పిట్టలవానిపాలెం మండలంలో 1957 సంవత్సరంలో ఏర్పాటు చేసిన రిజిస్టార్ కార్యాలయం దస్త్రాలను పరిశీలించారు. రిజిస్టార్ కార్యాలయంలో డాక్యుమెంట్లు, నష్ట్ర నిల్వ గదిని ఆయన పరిశీలించారు. 1957-58 సంవత్సరాల నాటి దస్త్రాలను ఆయన పరిశీలించారు. సబ్ రిజిస్టార్ డిప్యూటేషన్ పై వెళ్లినప్పటికీ కార్యాలయం సీనియర్ సహాయకులు పఠాన్ హుస్సేన్ ఖాన్ చేస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభతరంగా చేరాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట పీవీపాలెం తహసీల్దార్ వెంకటేశ్వరావు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

### వేణుతుల కాటంరాజు గంగాభవాని దేవస్థానం వద్ద సెల్‌ఫోన్ టవర్ ఏర్పాటు పై పరిశీలన

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 6)**

గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ లీడ్ క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్ బాబు సంపూర్ణ సహకారాలతో ఒంగోలు ఎంపికి వేణుతుల కాటంరాజు గంగాభవాని దేవస్థానం వద్ద సెల్‌ఫోన్ టవర్ ఏర్పాటు చేయవలసిందిగా వినతి పత్రాన్ని ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ సమర్పించారు. అనంతరం ఒంగోలు ఎంపీ సిఫార్సు లేఖను తీసుకొని గుంటూరు ఎంపి, కేంద్ర టెలికం శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని కూడా కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అందుకు సంబంధించి విజయవాడ సర్కిల్ అధికారి అడపా శ్రీరామ లక్ష్మీనరసింహారావు గారు సంబంధిత అంశాలన్నీ క్రోడీకరిస్తూ ఢిల్లీలో ఉన్న పై స్థాయి అధికారులకు లెటర్ రాయడం జరిగింది. అందుకు సంబంధించి ఈరోజు స్థానిక బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారి శ్రీనివాస్‌రెడ్డి కమిటీ వారికి అనేక విషయాలు తెలియపరుస్తూ త్వరలో వారం రోజుల్లోపు అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి కాటంరాజు ఆలయ పరిసరాల్లో టవర్ ఏర్పాటు చేయడానికి ఉన్నటువంటి పరిస్థితులను గమనించడానికి ఒంగోలు నుంచి రానున్నటువంటి ప్రత్యేక అధికారుల బృందంచే స్థల సేకరణ, వగైరా అంశాల మీద పరిశీలన చేసేందుకు వెళుతున్నట్టుగా ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పిఎల్‌పి యాదవ్ కు తెలియజేశారు. దాదాపు ఒక వారం రోజుల్లోపు సంబంధిత మార్కాపురం, ఒంగోలు ప్రాంత అధికారులచే ఈ సిగ్నల్ వ్యవస్థ కోసం జరిగే ఎటువంటి సర్వే కార్యక్రమంలో ఆలయ కమిటీ కూడా తగిన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని పత్రికా ముఖంగా తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, కాయకాకుల శ్రీనివాస్ యాదవ్, తాళ్ల అల్లూరి కుమార్ యాదవ్, పాముల పోల్రాజు యాదవ్, నాగం రామకృష్ణ, వెంకటేష్ యాదవ్, న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

### మంత్రి ఆనంను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 6)**

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రేణిగుంట విమానాశ్రయంలో మంత్రిని కలిసి తన కుటుంబ సభ్యులను ఆయనకు పరిచయం చేశారు. కందుకూరు నియోజవర్గంలో దేవాలయాల అభివృద్ధిపై ఆనం రామనారాయణరెడ్డితో చర్చించారు. కొత్తగా నిర్మించాల్సిన దేవాలయాల ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అక్కడే ఉన్న తిరుపతి కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరిచయం చేసుకుని మాట్లాడారు.

## రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో గూడూరి ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 6)**

రైతును రాజును చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. త్రిపురాంతకం మండలంలోని కంకాణాలపల్లె గ్రామంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్ర తో ముద్రించబడ్డ పట్టాదార్ పాస్ పుస్తకాలను యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్ గూడూరి ఎరిక్షన్ బాబు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన ఫోటోతో ప్రజల ఆస్తులపై ముద్రించడం అభద్రతకు దారి తీసిందని మన ప్రభుత్వం రాగానే ఆ యాక్టును రద్దుచేసి తిరిగి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల పట్టాదారు పాసు పుస్తకాలను తిరిగి పాత పద్ధతులలో ఏపీ ప్రభుత్వ రాజముద్రతో ప్రతి రైతుకు అందించడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా బ్యాంకుల్లో రుణాలు పొందే అవకాశం,డిస్టలైజేషన్ ఆస్తుల భద్రత వంటి సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల ఆస్తులను రక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని రైతులకు వివరించారు. రాజముద్రతో ఇచ్చిన పాస్ పుస్తకాల్లో ఏవైనా తప్పులుంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు, డిసి అధ్యక్షులు దేవినేని సెలమయ్య, సొసైటీ అధ్యక్షులు గుత్తా వెంకటనారాయణ, మల్లెల అల్లూరిరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు గుత్తా శ్రీనివాస్‌చౌదరి, రంగనాథపల్లి తెలుగుదేశం నాయకులు నాగరాజు, ఆంజనేయులు, గ్రామ ప్రజలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ పనులు వేగవంతం చేయండి

### మౌలిక వసతుల కల్పన పట్ల అశ్రద్ధ వద్దు
### సంక్రాంతికి ఒంగోలులో కొత్త కళ సంతరించుకోవాలి
### అధికారులకు ఎమ్మెల్యే దామచర్ల దిశా నిర్దేశం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)**

ఒంగోలు నగరంలో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతం చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. తన కార్యాలయంలో ఒంగోలు మునిసిపల్ అధికారులు, ఎంపీడీవో కార్యాలయ అధికారులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ తాగునీటి పనులు, రహదారులు, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక వసతుల కల్పనలో అశ్రద్ధ చేయవద్దని సూచించారు. సంక్రాంతికి అధికారులు వారి స్వగ్రామాలకు వెళ్లక ముందే ఒంగోలులోని అభివృద్ధి పనులను వేగవంతం చేసి, సంక్రాంతి శోభ ఒంగోలులో వెల్లివిరిసేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో బ్లీచింగ్ చల్లాలని, ఎక్కడ మురుగు, చెత్త లేకుండా శుభ్రం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయటంలో అధికారుల ది కీలకపాత్ర అన్నారు. ప్రతి ఒక్క అధికారి పారదర్శకంగా, బాధ్యతాయుతంగా తమ విధి నిర్వహణ నిర్వహించాలని కోరారు. సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, ఎం. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



### బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)**

ఒంగోలు రిమ్స్‌లో నాగులుప్పలపాడు మండలం మాచవరం గ్రామంలో ఇటీవల జనసేన దాడిలో గాయపడ్డ వైస్సార్సీపీ ఉప సర్పంచ్‌ను దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మంగళవారం ఆసుపత్రిలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మంత్రి, సంతనూతలపాడు ఇంచార్జ్ మేరుగ నాగార్జున , ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, గాయపడ్డ బాధితుడికి ధైర్యం చెప్పి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

### చాకిచెర్ల ఉన్నత పాఠశాలకు హ్యాండ్ బాల్స్ బహూకరణ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 6)**

మండలంలోని చాకిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారుల కొరకు అర్ధవీడు మండలం మొహిద్దిన్ పురం గ్రామానికి చెందిన కందుల విష్ణువర్ధన్ రెడ్డి 5000 రూపాయలు విలువ గల హ్యాండ్ బాల్స్ బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కావూరి జనార్దన్ తెలియజేశారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు ఓల్డ్ స్టూడెంట్ అయిన విష్ణువర్ధన్ రెడ్డి తన గురువు పనిచేసే పాఠశాల క్రీడాకారులను ప్రోత్సహిస్తూ హ్యాండ్ బాల్స్ ను బహుకరించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రాయి వెంకట సుధాకర్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి కుటుంబ సభ్యులు





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 6)**

చిత్తూరు జిల్లా కాణిపాకంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి సౌజన్య, కుమారులు అవినాష్, సందీప్‌లు స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ పండితులు ఆశీర్వాదాలు అందజేశారు. తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందించారు. కందుకూరు నియోజకవర్గంలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని, ఈ నూతన సంవత్సరంలో ప్రజలకు మేలు జరగాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గణనాథుని ప్రార్థించారు.

### విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేత



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 6)**

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలలో పదో తరగతి చదువుతున్న 456 మంది విద్యార్థులకు మంగళవారం కంచర్ల ఫౌండేషన్, కందుకూరు వారి ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఉచితంగా సుమారు రూ.50 వేలు విలువైన స్టడీ మెటీరియల్ అందించారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ విద్యా సంవత్సరంలో నూరు శాతం ఫలితాలను సాధించడానికి కృషి చేస్తామని తెలియజేశారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల బ్యానర్ ఆవిష్కరణ




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 6)

37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా కందుకూరు సబ్ కలెక్టర్ డి హిమ వంశీ చే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల బ్యానర్‌ను ఆవిష్కరించారు. 2026వ సంవత్సరం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల స్లోగన్‌ను “శిక్షణతో భద్రత - సాంకేతికత ద్వారా పరివర్తన” గా కేంద్ర ప్రభుత్వం వారు నామకరణం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ఈ నెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగుతాయని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీ వీ నాగలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి జే అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## రైతుల భద్రతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 6)

గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారుచేసిన రెవెన్యూ వ్యవస్థను ప్రజా ప్రభుత్వం ప్రక్షాళన చేసి రైతులకు చట్టబద్రత కల్పించడమే లక్ష్యమని మార్కాపురం మండల తహసిల్దార్ చిరంజీవి అన్నారు. మండలంలోని వందలపాడు గ్రామంలో రీ సర్వే ప్రాజెక్టుకు సంబంధించి మంగళవారం మండల సర్వే సంజీవయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చిరంజీవి మాట్లాడుతూ రైతు సంక్షేమ ధ్యేయంగా చంద్రబాబు కృషి చేస్తున్నారని అందులో భాగంగా అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద రైతు బ్యాంకు ఖాతాలో నేరుగా నగదు జమ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్లో సాగు చేసిన పైర్లను ఈ పంటలో నమోదు చేయించుకోవాలి




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 6)

రబీ 2025 సీజన్లో పంటలను సాగు చేసిన రైతులు తప్పకుండా తమ గ్రామ వ్యవసాయ సహాయకుని ద్వారా ఈ పంట నందు నమోదు చేయించుకోవాలని వేములపాడు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలియజేశారు. ఈ పంట నమోదుపై గ్రామాలలో విస్తృతంగా అవగాహన కల్పించి ఎటువంటి తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు. ఈ పంట నమోదు ప్రక్రియలో పూర్తి పారదర్శకతతో పాటు రైతులను భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ఈ సీజన్ ఈ పంట నమోదు ప్రక్రియలో కొన్ని మార్పులతో రైతులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఇందులో భాగంగా ఈ పంట నమోదు చేసే షెడ్యూల్ ప్రకారం, ఆయా రైతులకు రెండు రోజుల ముందుగానే వారి మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ పంట కోసం పొలాలకు వచ్చే తేదీ సమాచారం తెలుస్తుందన్నారు. అలాగే పంట నమోదు పూర్తి అయిన తరువాత వాటి వివరాల ధ్రువీకరణ కోసం రైతులకు ఈ పంట లింక్‌తో కూడిన రెండవ ఎస్ఎంఎస్ వెళ్తుందన్నారు. పంట నమోదు వివరాలలో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే ఆన్లైన్ గ్రీవెన్స్ నందు రైతులు వివరాలను తెలియజేయవచ్చున్నారు. పంటల వివరాల ధ్రువీకరణ అనంతరం మూడవసారి రైతులకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం వెళ్తుందని తెలిపారు. ప్రస్తుతం మినుము, అలసంద పంటలు కోతకు సిద్ధంగా ఉన్నాయి. కాబట్టి రైతులు త్వరగా షెడ్యూల్ ప్రకారం పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.

# ఉలవపాడు స్టేషన్‌ను పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి
నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి
గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ
తరుచు విజిబుల్ పోలీసింగ్ చేపడుతూ నేరాలను కట్టడి చెయ్యాలి
పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, వృత్తిపట్ల నిబద్ధత,
అంకిత భావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 6)

ప్రకాశం జిల్లాలో కందుకూరు సబ్ డివిజన్ ను కలపటం (విలీనం) ప్రక్రియలో భాగంగా ఉలవపాడు పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును, కేసుల నమోదు, ప్రజలకు అందుతున్న సేవలు, శాంతి భద్రతలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి ఉలవపాడు పోలీస్ స్టేషన్ మంగళవారం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పట్టుబడిన వాహనాలు, తదితర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదుదారులకు పరిష్కారం అందించాలని, మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు, చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చెడు నడతకలిగిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పండుగలు, ఉత్సవాల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ విలీనంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పోలీస్ సేవలు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన, కేసుల దర్యాప్తులో నాణ్యత, రికార్డుల నిర్వహణలో స్పష్టత ఉండాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గుడ్లూరు పోలీస్ పరిధిలో ఉన్న ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను మరియు రామాయపట్నం పోర్ట్ ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ. ఈ సందర్భంగా ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్‌లో కొనసాగుతున్న నిర్మాణ పనులు, కార్మికుల భద్రత, పారిశ్రామిక కార్యకలాపాలు మరియు భవిష్యత్ ప్రణాళికలపై జిల్లా ఎస్పీకి వివరించారు. నిర్మాణ ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం రామాయపట్నం పోర్ట్ నిర్మాణ ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు. పోర్ట్ అధికారులు అక్కడ జరుగుతున్న పనులు, స్థితిగతులను జిల్లా ఎస్పీ గారికి వివరించారు. పోర్ట్ పరిధిలో భద్రతా ఏర్పాట్లు, పోర్ట్ అభివృద్ధి నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోనే పోర్టు ఒక ముఖ్యమైన ప్రాంతమని, పోర్టు యాజమాన్యం సమన్వయంతో భద్రతను పటిష్టంగా ఉంచాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్బి డిఎస్పీ చిరంజీవి, కందుకూరు డిఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం, కందుకూరు సిఐ షేక్ అన్వర్ బాషా, గుడ్లూరు సీఐ జి మంగారావు, ఉలవపాడు ఎస్ఐ జి సుబ్బారావు, గుడ్లూరు ఎస్ఐ వెంకటరావు, సిబ్బంది ఉన్నారు.









# ప్రభుత్వ వసతి గృహ నిర్వాహకులు మరింత ఏకాగ్రతతో విద్యార్థులకు సేవలు అందించాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,
సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్

(షణ్ముఖ వెలుగు,ఒంగోలు, జనవరి 6)

ప్రభుత్వ వసతి గృహ నిర్వాహకులు మరింత ఏకాగ్రతలతో విద్యార్థిని విద్యార్థులకు సేవలు అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మంగళవారం ఒంగోలు పట్టణంలోని సంతపేటలో గల సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని న్యాయమూర్తి సందర్శించి అక్కడ విద్యార్థిని విద్యార్థులకు అందుతున్న భోజన వసతి సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి విద్యార్థుల తో మాట్లాడుతూ బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ విషయంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను, మండల న్యాయ సేవ అధికార కమిటీలను సంప్రదించి తగువిధంగా పరిష్కారం పొందువచ్చని అన్నారు. వివేకానందుని యొక్క జయంతి వారోత్సవాలు పురస్కరించుకొని ఆ మహానుభావుడు యువతకు నిర్దేశించిన మార్గంలో ముందుకు నడిచి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తద్వారా మంచి స్థాయిలో స్థిరపడవచ్చని అన్నారు రాష్ట్రం న్యాయ సేవాధికార సంస్థ వారి సూచనల మేరకు హాస్టల్స్ ను తనిఖీ చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లందరూ దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ అధికారిని టి ధనలక్ష్మి పాల్గొన్నారు.








## శ్రీ కోదండ రామాలయంలో వైభవంగా ధనుర్మాస పూజలు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 6)

బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డు అమ్మవారి శాల వీధిలో వెలసిన శ్రీ శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ప్రతి రోజు ఆలయ ప్రధాన అర్చకులు తశీగిశెట్టి సత్యనారాయణ శర్మ బృందం ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా స్వామి వారికి జరిగే పూజ కార్యక్రమ వివరాలను ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్ధన్‌రావు, సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ తులసి సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రెటరీ వల్లంకొండు సత్యనారాయణ, విశ్వనాదుల శ్రీరాములు, ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు లక్కి డిప్ ద్వారా డిప్‌లో పేరు వచ్చిన వారికి మహిళల చేతుల మీదుగా వారికి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సాగులో ఉన్న ప్రతి పంటను ఈ పంట నమోదు ప్రక్రియలోకి తీసుకు రావాలి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 6)

మండలంలోని మల్లవరం, అక్కచెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతూ రబి 2025-26 లో సాగులో ఉన్న ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకుల కు తెలిపి వెంటనే ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలని వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు, సోషల్ ఫారెస్ట్ అయిన సుభాబుల్, జామాయులను ఈ పంట నమోదు తప్పనిసరి నమోదు చేచాలని మరియు అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు, రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ పంట చేయించు కోకపోతే పండిన పంటను మద్దతు ధరకి అమ్ముకోవాల్సినపుడు కూడా సమస్యలు వస్తాయని అలా జరగకుండా చూసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి కే అరుంధతి రైతులను కోరారు. కంది పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు. అదే విధంగా ప్రస్తుతం సాగులో ఉన్న కంది పంటలో బెట్ట పరిస్థితిలు గమనించినట్లయితే వెంటనే పొటాషియం నైట్రేట్ (13.0.45), యూరియా ఎకరానికి రెండు కేజీలు చొప్పున పిచికారి చేయాలని రైతులకు ఆమె తెలియజేశారు. మిరప పంటలో పై ముడత, కింద ముడత నివారణ చర్యలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.






# బద్వేల్ ఆర్డీవోకు వినతి





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 6)

బద్వేలు పట్టణంలోని విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో బద్వేలు టౌన్ ఎన్జీవో కాలనీలోని పార్కు స్థలములో ఎటువంటి అనుమతులులేని అక్రమ చర్చి నిర్మాణము వెంటనే తొలగించు విషయమై రెండవ పర్యాయము విజ్ఞప్తి చేసారు. గత రెండు వారముల ముందు ఎన్జీవో కాలనీలో ప్రజల అవసరాలకు లేదా పిల్లల పార్కు కొరకు కేటాయించిన స్థలములో ఎటువంటి ప్రభుత్వ అనుమతిలేని అక్రమ చర్చి నిర్మాణం గురించి హిందూ సంఘాల ఆధ్వర్యంలో తమరికి తెలియజేసియున్నాము. ఆ అక్రమ చర్చి నిర్మాణములో బద్వేలు మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ భూమి ఆక్రమించరాదని ఆ ప్రదేశములో కేవలం ఒక బోర్డును మాత్రమే ఏర్పాటు చేశారు కానీ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధముగా లక్షల విలువైన స్థలములో చర్చి ముసుగులో ఎటువంటి నామమాత్రపు అనుమతులు కూడా లేని అక్రమ చర్చి నిర్మాణం తొలగించలేదని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని, తక్షణమే స్పందించి వెంటనే తొలగించాలన్నారు. 5 శాతం కూడా లేని క్రైస్తవులకు బద్వేలు టౌన్ సిద్దవటం రోడ్డు, నెల్లూరు రోడ్డు, మైదుకూరు మెయిన్ రోడ్లలో 30 ఎకరాలపైగా చర్చిల పేరుతో కమర్షియల్ వ్యాపార సముదాయం నిర్మించియున్నారని ప్రార్ధనాలయము పేరుతో వ్యాపారాలు ఉపయోగములో ఉన్నాయని, బద్వేలు గోపవరం మండలాల్లో దాదాపు 60 పైగా జిల్లా కలెక్టర్, బద్వేలు మునిసిపల్ కమీషనర్ అనుమతి లేని చర్చిలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రజల అవసరనిమిత్తం కేటాయించిన విలువైన స్థలములను కూడా కొంతమంది క్రైస్తవులు చర్చీలు నిర్మాణం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని చర్చికి వ్యాపారాలు చేసుకోమని ఏ చట్టం ప్రకారం ఇచ్చారో తెలియజేయగలరని మనవి. ప్రభుత్వ ఉన్నతాధికారులు కానీ, రాజకీయ నాయకులు కానీ ఏమాత్రం కఠిన చర్యలు తీసుకోక పోవడం వలన ఇదే ఆదునుగా భావించి మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో సైతం రాత్రికి రాత్రే అక్రమ చర్చీల నిర్మాణం జరుగుతున్నాయి. 80 శాతం ఉన్న హిందువులకు కనీసం ఒక ఎకరా స్థలం కూడా హిందూ దేవాలయాలకు లేదు. కానీ రెండు లేదా మూడు సెంట్ల స్థలంలో ఎక్కడైనా హిందూ దేవాలయం భక్తులు కట్టుకోబోతే అధికారులు అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు. ఇది హిందూ దేశమా లేక క్రైస్తవ దేశమా అని హిందువులు ఆవేదన పడుతున్నారని, హిందూ ధర్మంపైన విదేశీ మతాలు రకరకాల మాయమాటలతో ఎత్తుగడలతో మతమార్పిడి చేస్తున్నారని, క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూ క్రైస్తవులుగా జీవిస్తూ హిందూ మతములో ఉన్నట్లు రాజ సర్టిఫికేట్ లు పొంది ఉద్యోగాలు చేసుకుంటూ, నిజమైన హిందువులకు, అన్యాయం జరుగుతున్నా రెవిన్యూ, మునిసిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని ఓట్ల కోసం రాజకీయ నాయకులు హిందువులకు తీవ్రద్రోహం చేస్తున్నారని. కావున పై విషయాలపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మిక్కిలి విన్నపం కోరుచున్నాము. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్జీవో కాలనీలోని అక్రమ చర్చిని వెంటనే తొలగించాలని, బద్వేలు, గోపవరం మండలాల్లో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో నిర్మించిన చర్చీల జాబితా సమర్పించాలని, హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ హరిజన, గిరిజనులకు మాత్రమే సర్టిఫికెట్లు మంజూరు చేయాలన్నారు. ఇప్పటి నుండి క్రైస్తవ మతాన్ని ఆచరించే వారికి, సర్టిఫికెట్లు మంజూరు చేసే అధికారుల పై సత్వరమే విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోగలరన్నారు. ప్రభుత్వ అనుమతిలేని అక్రమ చర్చిలను తొలగించాలన్నారు. బద్వేలు ప్రభుత్వ వైద్యశాలకు అనారోగ్య ప్రజల అవసరనిమిత్తం సిద్ధవటం మెయిన్ రోడ్డు నుండి చర్చి ఆవరణం మీదుగా రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. కాలనీలోని ఎటువంటి ప్రభుత్వ అనుమతులులేని అక్రమ చర్చి నిర్మాణము తొలగించి పార్క్ కొరకు అధికారికంగా ఉత్తర్వులు మంజురు చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమములో ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు హిందూ సంఘాల కన్వీనర్ చెన్నమరాజు రామకోటి రాజు, బద్వేలు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పెరుగు వెంకటయ్య, ఉపాధ్యక్షులు పెద్ది సుధాకర్, హిందూ సంఘాల నాయకులు వేణు యాదవ్, బద్వేలు ప్రఖండ పత్తిపాటి నరసింహులు, బద్వేలు బలిజ సంఘం గౌరవాధ్యక్షులు హనుమంతు బాల నరసింహులు, అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి కొర్రపాటి సురేంద్ర, ట్రెజరర్ వాయిలేటి శీను, ఉపాధ్యక్షులు కొంకుల రమణ, బీజేపీ సీనియర్ నాయకులు కుప్పాల నరసింహులు, వేమ నారాయణరెడ్డి, శివరెడ్డి, బోర్ రాజా, బైనబోయిన శివ, అశోక్, విశ్వనాథ్, ఇరగబోయిన చంద్ర, శివ శంకర్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# గోకుల షెడ్ల నిర్మాణంలో జమ్మలమడక ఆదర్శం

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

వ్యవసాయంలో సంస్కరణలే కూటమి ధ్యేయం






(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 6)

సమగ్ర సంస్కరణలతో వ్యవసాయాభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో నిర్వహించిన రాజ ముద్రతో కూడిన పట్టదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా ప్రింట్ చేసిన పట్టదారు పాసు పుస్తకాలను రైతులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజముద్రలో ఉన్న రాజసం దోపిడిదారుడైన జగన్ రెడ్డి ఎలా తెలుస్తోందని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో ప్రచారం పిచ్చితో పొలం గెట్ల సర్వే రాళ్లపై తన ఫోటో వేసుకుని.., రైతుల భూములను తాకట్టుపెట్టాలని చూశారని ఆరోపించారు. పట్టదారు పుస్తకాలపై జగన్ ఫోటోలు, నవ రత్నాల ప్రచారం చేస్తూ.., రైతు లక్ష్యాలకు తూట్లు పొడిచారని విమర్శించారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తో భూమిలపై ప్రజలకు పూర్తి స్థాయిలో హక్కులు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. గోకుల షెడ్ల నిర్మాణాల్లో నియోజకవర్గ స్థాయిలో జమ్మలమడక ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే జూలకంటి రైతులను అభినందించారు. రూ. 11.50 లక్షల ప్రభుత్వ నిధులతో ఒకే రోజు నూతనంగా నిర్మించి ఐదు గోకుల షెడ్లను తాను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలానే కూటమి ప్రభుత్వం పశు గ్రాసం సాగుకు కూడా నిధులు కేటాయిస్తోందని, ఈ అవకాశాన్ని పాడి పరిశ్రమ రైతులు సద్వినియోగం చేసుకోవాని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో ఫణికుమార్ నాయక్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రమణీయం కోదండరామడి నగరోత్సవం





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 6)

మండలంలోని మున్నంవారిపాలెం నందు కొలువై ఉన్న శ్రీ కోదండరామలయ సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన గరుడ వాహన సేవ అశోది వారి ముఠా అధ్వర్యంలో అంగరంగవైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు, అశోది వారి కుటుంబం వారి అధ్వర్యంలో గరుడ వాహనం పై సీతా సమేత కోదండరాము లక్ష్మణుడు గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు చేసిన ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు మంగళమేళాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అశోది వారి కుటుంబ సభ్యులు, గ్రామ కాపులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

ఇక నుంచి ప్రభుత్వ కార్యాలయాల్లో అకస్మాత్తు తనిఖీలు

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 6)

పంచాయతీ, మున్సిపల్ విభాగాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. జిల్లాలో అమలవుతున్న పనులు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో ప్రతి రోజు ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపిడివోలు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. చెత్త సేకరణలో యాభై శాతం కంటే తక్కువ పనితీరు ఉన్న మండలాలపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అదే సమయంలో మంచి ఫలితాలు సాధించిన పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందికి అవార్డులు అందజేస్తామని తెలిపారు. బహిరంగ మల విసర్జన రహిత గ్రామాల లక్ష్యంతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలని, మురుగు నీటి కాలువలు, సముదాయ మరుగుదొడ్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కర్లపాలెం మండలంలో సముదాయ మరుగుదొడ్ల పనులు ప్రారంభం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసి వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. గ్రామాల్లో సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాలు పెంచాలని, మంచి ఫలితాలు సాధించిన గ్రామాల విధానాలను ఇతర గ్రామాల్లో అమలు చేయాలని ఎంపిడివోలకు సూచించారు . స్వామిత్వ సర్వే పనుల్లో జాప్యంపై కొల్లూరు మండల అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. నిర్దిష్ట కాలంలో స్వామిత్వ సర్వే పూర్తికాలవన్నారు. పంచాయతీల ఆదాయ వనరుల వసూళ్లను క్రమబద్ధంగా చేపట్టాలని, వీధుల్లో సంచరించే పశువులు, కుక్కలు, పందుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పెండిగ్ లో ఉన్న ప్రభుత్వ గృహాలు పూర్తిచేయలనీ అదికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అకస్మాత్తు తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పనితీరు సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి నాణ్యత పరీక్షలు తరచుగా నిర్వహించాలని ఆయ అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో సర్వే ఏడి అల్తాఫ్, డిజివో విజయలక్ష్మి, డిపివో ప్రభాకర్,ఆర్డబ్ల్యూఎస్ఎస్ ఈఈ అనంత రాజు, మండల అధికారులు పాల్గొన్నారు.



# 373 సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి








(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 6)

జె పంగులూరు మండలం చందలూరులో మంగళవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో చందలూరులోని జడ్పీ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా 373 సైకిళ్లను మంత్రి పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాఠశాలలకు సులభంగా హాజరయ్యేలా చేయడం, విద్యలో కొనసాగుదల పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మంత్రి తెలిపారు.

# గర్భిణీ మృతి పై అనుమానం హై కోర్టు ఆదేశాలతో రీపోస్టుమార్టం









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)

గర్భిణీ స్త్రీ పట్ల నిర్లక్ష్యం వహించి ఆమె మృతికి కారణాల పై అనుమానం వ్యక్త పరిచిన కుటుంబ సభ్యులు హై కోర్టును ఆశ్రయించటంతో మంగళవారం కోర్టు ఆదేశాల మేరకు రీ పోస్టుమార్టం నిర్వహించారు. బాపట్ల జిల్లా చీరాల కొత్తపేటకు చెందిన పండాలనేని సౌమ్య ని ఒంగోలు ఇందుర్తి నగర్‌కి చెందిన రాజగోపాల్‌కి ఇచ్చి వివాహం చేయగా ఆమె గర్భం దాల్చడంతో ఆమె పుట్టిన ఇల్లు అయిన చీరాలలోని ప్రముఖ వైద్యశాల శంకర్ లాప్రో స్కోపిక్ అండ్ ఇన్ఫర్టిలిటి ఆసుపత్రిలో 11.12.25న చేర్పించగా అక్కడి ఆమెకు ప్రముఖ వైద్యులు అయిన రామకృష్ణ హనుమాన్ 16.12.24న శస్త్రచికిత్స సిజేరియన్ ద్వారా డెలివరీ చేసి ఆడ శిశువును డెలివరీ చేయగా డెలివరీ అనంతరం ఆమె ఆరోగ్యం బాగా లేదు అని సౌమ్య తన భర్త రాజ గోపాల్‌లో తెలపటంతో భర్త రాజగోపాల్ వైద్యుడు రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆమె ఆరోగ్యం ప్రమాదకర పరిస్థితికి పోయింది. చీరాలలో గోరంట్ల వైద్యశాలకు తరలించి అక్కడ వైద్యులుగా వున్న రాజేష్ జనరల్ ఫిజిషియన్‌గా చూపించడంతో ఆమె పరిస్థితి అప్పటికే విషమించిన కుటుంబ సభ్యులకి తెలియకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమయం వృధా చేశారు. దీంతో 17వ తేదీ ఆమె మృతి చెందటంతో కుటుంబ సభ్యులు ఆ రోజే సౌమ్య మృతికి కారణం అయిన వైద్యుల పై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేపట్టిన పోలీసు వారు కేసు నమోదు చేయక పోవటంతో ఆమె అత్త ఊరు అయిన ఒంగోలులో కర్మ కండలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులు హైకోర్టుని ఆశ్రయించడంతో నేడు హైకోర్టు ఆదేశాల మేర పోస్టుమార్టం నిర్వహించారు.ఈ సందర్భం గా ,ఆమే భర్త రాజగోపాల్, హైకోర్టు లాయర్ రజనీ పేషెంట్లు వల్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# గుంటూరు ఛానల్ భూసేకరణ సర్వే వేగవంతం

### పర్చూరు వరకు ఛానల్ పొడిగింపుకు చర్యలు ముమ్మరం
### ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవ
### భూ సర్వే చేపట్టిన అధికారులు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జనవరి 6)

పర్చూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయనున్న గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు ఊపందుకున్నాయి. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు విస్తరించేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియలో భాగంగా మంగళవారం అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ, వ్యవసాయ శాఖలు, ల్యాండ్ సర్వే విభాగానికి చెందిన బృందాలు సంయుక్తంగా సర్వే నిర్వహించాయి. ఛానల్ పొడిగింపునకు పర్చూరు నియోజకవర్గ పరిధిలో సుమారు 51 ఎకరాల భూసేకరణ అవసరం ఉండటంతో, భూముల గుర్తింపు, కొలతలు, యాజమాన్య వివరాల నమోదు ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు అమలుతో పర్చూరు ప్రాంతానికి సాగునీటి లభ్యత గణనీయంగా పెరిగి వ్యవసాయాభివృద్ధికి బలమవుతుందని అధికారులు తెలిపారు. భూసేకరణ సర్వే పూర్తయిన అనంతరం గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు వేగంగా ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. గుంటూరు ఛానల్ ప్రాజెక్టు పూర్తయితే పర్చూరు నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి సమస్యలు తీరడమే కాకుండా, సుమారు 50 గ్రామాలకు త్రాగునీటి కొరత కూడా పరిష్కారం కానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో గుంటూరు ఛానల్ పనుల కోసం రూ.274 కోట్లు కేటాయించినప్పటికీ, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ పనులను రద్దు చేయడంతో ప్రాజెక్టు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో పలు ప్రాంతాల్లో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పలుమార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి పర్చూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే గుంటూరు ఛానల్ పనులకు మళ్లీ శ్రీకారం చుట్టాలని వినతిపత్రం సమర్పించారు. ఈ అంశంపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కూడా కలిసి సమస్యను వివరించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, పొడిగింపు భూసేకరణకు రూ.100 కోట్లు కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిధుల కేటాయింపుతో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ప్రాజెక్టు అమలుతో పర్చూరు నియోజకవర్గానికి సాగునీటి భద్రత కలగడంతో పాటు, వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నూతన ఉత్సాహం రానుందని రైతులు, ప్రజలు ఆశిస్తున్నారు.



# బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి

### మెనూ అమలు, విద్యా ప్రగతిపై ఆరా
### 10వ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక
### నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - అధికారులను హెచ్చరించిన లక్ష్మా నాయక్

(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జనవరి 6)

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు బేస్తవారిపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని మార్కాపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (ఇఇ) ఎన్ లక్ష్మా నాయక్ మంగళవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని వంటగది, స్టోర్ రూమ్, తాగునీటి వసతులు, మరుగుదొడ్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

విద్యార్థులతో ముఖాముఖి డిడి స్వయంగా విద్యార్థులతో కలిసి అల్పాహారం (ఇడ్లీ, చట్నీ) తిని, ఆహార నాణ్యతను పరీక్షించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందుతుందా? ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. వసతులు బాగున్నాయని, వైద్యులు క్రమం తప్పకుండా వస్తున్నారని విద్యార్థులు డిడికి వివరించారు. వార్షిక పరీక్షల దృష్ట్యా పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రగతిపై అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో ప్రతి విద్యార్థి 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించి, వారిని ఉన్నత గ్రేడ్‌లకు తీసుకురావాలన్నారు. ఇప్పటికే అందజేసిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి. వసతి గృహాల్లో ప్రతిరోజూ 'ముస్తాబు' (పరిశుభ్రత) కార్యక్రమం నిర్వహించాలని, విద్యార్థులకు కాచి వడపోసిన మంచినీటినే అందించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఎబో) సిహెచ్ స్వర్ణలత, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.





# రాష్ట్రంలో రాజముద్ర పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

### వేల్పూర్‌లో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 6)

"మీ భూమి- మీ హక్కు" కల్పిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలో మంగళవారం జరిగిన "మీ భూమి - మీ హక్కు" సభకు చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు, హద్దు రాళ్ల పై తన బొమ్మలు వేసుకున్న చరిత్ర జగన్ మోహన్ రెడ్డిదని, అయితే రాజముద్ర వేసి పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని అన్నారు. మీ ఆస్తులపై జగన్ ఫోటో వేసుకోవడం వలన బ్యాంకులో రుణాలు కూడా తిరస్కరించిన సందర్భాలు ఉన్నాయన్నారు. మీ భూమికి మీరు హక్కుదారులు కాబట్టి రాజముద్రతో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 22.34 లక్షల మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. శావల్యాపురం మండలంలో 7 వేలు పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు తెలిపారు.

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడం చేతకాని జగన్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి కూటమి ప్రభుత్వం ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా (22–ఏ)లో నుండి ఐదు కేటగిరీల భూములను జాబితాల నుంచి తొలగించి రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. వారసత్వ ఆస్తులు 100 రూపాయలకే రిజిస్ట్రేషన్ చేయించి రైతులను ఆదుకోవడమే చంద్రబాబు నాయుడు పారదర్శక పాలనకు నిదర్శనం అన్నారు. అన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసి భూ వివాదాలకు తావు లేకుండా కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా అండగా ఉంటుందని చీఫ్ జీవి ఆంజనేయులు స్పష్టం చేశారు. ఐదు కేటగిరీల తొలగింపుతో రాష్ట్రంలో లక్షలాది మంది రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మల్లికార్జునరావు, శావల్యాపురం సొసైటీ ప్రెసిడెంట్ విశ్వనాథం, కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

### 700 మంది రైతులకు పుస్తకాలు అందజేత
### తహసిల్దార్ టి శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 6)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మన్నేటికోట గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు ఆధ్వర్యంలో సర్కారు రాజముద్రతో ముద్రించబడిన పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేతుల మీదుగా 700 మంది రైతులకు రాజముద్రతో ముద్రించబడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ తో రాజముద్ర గలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని, భూ సమస్యలు ఏమైనా ఉంటే రీ సర్వే ద్వారా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు, తహసిల్దార్ టి శ్రీనివాసులు, మండల సర్వేయర్, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

గ్రామాలలో బలమైన కమిటీని ఎన్నుకోవడమే లక్ష్యం

## జనసేన నాయకులు వెలుగు కాశిరావు
## తాడివారిపల్లెలో జనసేన పార్టీ కమిటీ ఎన్నిక

### కమిటీల్లో స్థానం కోసం పోటీపడుతున్న జనసైనికులు
### గ్రామాలలో బలమైన కమిటీలను ఎన్నుకోవడమే జనసేన పార్టీ లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 6)

గ్రామాలలో బలమైన కమిటీలను ఎన్నుకోవడమే జనసేన పార్టీ లక్ష్యం అని మండల జనసేన పార్టీ నాయకులు వెలుగు కాశిరావు అన్నారు. మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు, కాశీరావు మండలంలోని తాడి వారిపల్లి లో శనివారం, కేతగుడిపిలో ఆదివారం రాత్రి జనసేన పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వెలుగు కాశీరావు మాట్లాడుతూ తర్లుపాడు మండలంలో జనసేన కమిటీలు నియామకం ప్రజాస్వామ్యబద్ధంగా ఉత్సాహంగా కొనసాగుతుందన్నారు. కమిటీల్లో స్థానం కోసం జన సైనికులు పోటీపడుతున్నట్లు తెలిపారు. పార్టీ కోసం ఏళ్లుగా పనిచేస్తున్న జన సైనికులకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ, నవ నాయకత్వాన్ని తీర్చిదిద్దే దిశగా గ్రామాలలో గత రెండు రోజులుగా కమిటీలు నియామక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలే నాయకులను ఎన్నుకుంటూ కమిటీలు నియామకం స్థానిక ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా ఉత్సాహంగా కొనసాగు తుందని తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, కూటమిలోని అన్ని పార్టీలను కలుపుకొని, త్వరలో రాబోయే స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కాశీరావు కమిటీలోని సభ్యులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు వెన్నా రాజారామిరెడ్డి, రొడ్డా శ్రీను, కొండెబోయిన సునీల్, గంజేరుపల్లి మహేష్, చీకటి శివకాశి, వెలుగు రమేష్, గడ్డం బాలరాజు, పఠాన్ కరీముల్లా, వన్నె బోయిన వెంకటేష్, షేక్ రఫీ, సయ్యద్ రఫీ, షేక్ మస్తాన్, షేక్ నాగూర్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 6)

రాష్ట్రంలో వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చీఫ్ విప్ జీవీ ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యులు సిబ్బంది అటెండెన్స్ రికార్డు, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, వసతులను అడిగి తెలుసుకున్నారు. ఆశా డే సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న ఆశా కార్యకర్తల సమావేశానికి హాజరై సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. గత వైసిపి పాలనలో ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసారన్నారు. రోగులకు సౌకర్యాలు లేక, సక్రమంగా మందులు లేక అనేక ఇబ్బందులకు గురైన పరిస్థితులను చూశామన్నారు. 18 నెలల కూటమి పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల నందు కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా వైద్య పరీక్షల పరికరాలు ఏర్పాటు చేయడం, అనుభవం కలిగిన

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
### శావల్యాపురం పిహెచ్‌సిని సందర్శించిన చీఫ్ విప్ జీవీ
### కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న కూటమి ప్రభుత్వం



వైద్యులను నియమించి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అంతేకాకుండా గుండె పోటు సమయంలో తీసుకోవలసిన ఎంతో విలువైన ఇంజక్షన్లు కూడా పీహెచ్సీ, సిహెచ్సిలో అందుబాటులో ఉందన్నారు. నేడు అన్ని రకాల వ్యాక్సిన్లు ప్రభుత్వాసుపత్రిలో ఉన్నాయని, రోగులకు అత్యవసర సేవలు కూడా అందించడం జరుగుతుందన్నారు. సాధారణ కాన్పులు ఆసుపత్రిలో అధిక శాతం జరిగే విధంగా ఆశా కార్యకర్తలు పనిచేయాలన్నారు. కానుపులు ఇంటిదగ్గర జరగకుండా ప్రజల్లో అవగాహన పెంచి తప్పనిసరిగా ఆసుపత్రికి తీసుకురావాలన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందించాలని సూచించారు. అలాగే ఇంటింటికి తిరిగి జ్వరం, విరోచనాలు వంటి రోగాలను గుర్తించి సర్వే చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కన మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.







# రహదారి భద్రతా నియమాలు పాటించడం మనందరి బాధ్యత

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)

రహదారి భద్రతా నియమాలు పాటించడం మనందరి బాధ్యత అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. 37వ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం ఒంగోలులో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ మినీ స్టేడియం వరకు సాగింది. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు విలేకరులతో మాట్లాడుతూ, రహదారి నిబంధనలు మన భద్రత కోసమే అని ఈ విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటోందని దీని వల్ల కూడా ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ, రహదారి ప్రమాద రహిత జిల్లాగా చేయడం కోసం మనందరం కృషి చేయాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగి రోడ్ నిబంధనలు పాటించాలన్నారు. మనం బాధ్యతగా ఉంటే ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల, ట్రాఫిక్ సిఐ జగదీష్, మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, మోటారు వాహన తనిఖీ అధికారి జయ ప్రకాష్, యు. ధర్మేంద్ర, బి. భాను ప్రకాష్, డి. జస్వంత్, పాలపర్తి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సానుకూల అవగాహనలో రాష్ట్ర స్థాయిలో జిల్లా టాప్ 3లో ఉండాలి

### పిజిఆర్ఎస్‌లో వచ్చే సమస్యల అర్జీలు రీ ఓపెన్ శాతం తగ్గించాలి
### రెవెన్యూ రికార్డ్స్ అన్ని ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి
### రీ సర్వే పక్కాగా జరగాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 6)

రెవిన్యూ, హెల్త్, అగ్రికల్చర్, శానిటేషన్ నిర్వహణలో ప్రజా సానుకూలతలో రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లా టాప్3లో ఉండేలా సంబంధిత శాఖ అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవెన్యూ, మెడికల్, వ్యవసాయ, శానిటేషన్ అధికారులతో ప్రజా సానుకూలత, రెవిన్యూ రికార్డ్స్ వంటి అంశాల పై ఆర్డీఓలు, తహశీల్దార్లు, డియంహెచ్ఓ, మెడికల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ, హెల్త్, అగ్రికల్చర్, శానిటేషన్ నిర్వహణలో ప్రజా సానుకూలతలో రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లా టాప్3 లో ఉండేలా సంబంధిత శాఖ అధికారులు పనిచేయాలన్నారు. వివిధ రకాల భూ సమస్యలపై రెవెన్యూ అధికారులకు వచ్చినప్పుడు వారు చెప్పే సమస్యలను సానుకూలంగా వినాలని అప్పుడే వారు సంతృప్తిగా ఉంటారన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్లు జాగ్రత్తగా నిర్వహించాలని ఎవరి నుండి కూడా ఎలాంటి పైకం తీసుకోకుండా శానిటేషన్ సిబ్బంది పని చేయాలని డాక్టర్లు వద్దకు వచ్చే పేషెంట్లను మర్యాదపూర్వకంగా వారికున్నటువంటి జబ్బులను వారు చెప్పేటప్పుడు సానుకూలంగా స్పందించి నాణ్యమైన మందులు అందజేసి పంపించాలన్నారు అప్పుడే ప్రజలలో ప్రభుత్వం, అధికారులపై ప్రజలకు మంచి అభిప్రాయం కలుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యల అర్జీలు రీ ఓపెన్ శాతం తగ్గించాలని, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ సంబంధించి మండల వారీగా రిపోర్టును జిల్లా కలెక్టర్‌కి అందజేయాలని డిఆర్ఓ సూచించారు రెవెన్యూ క్లీనిక్ బాగా చేస్తున్నారని, మీ సేవ ద్వారా, రెవెన్యూ రికార్డ్స్ అన్ని ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలని, జిల్లా రీ సర్వే పక్కాగా జరగాలి అప్పుడే భూ సమస్యలు పరిష్కరం అవుతాయని తెలిపారు. రెవిన్యూ సర్వే రిజిస్ట్రేషన్ అధికారులతో ప్రతి శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు రెవెన్యూ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, డిసిహెచ్ ఎస్ పద్మావతి, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు ప్రజల నుండి తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలి

### మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 6)

కనిగిరి పురపాలకసంఘం పరిధిలో నెలకొన్న సమస్యలు ప్రజల నుండి తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని శివనగర్ కాలని, బి.సి కాలని తదితర ప్రాంతాల్లో మునిసిపల్ కమీషనర్ పి. శ్రీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న కాలువలను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యం, నీటి సరఫరా సేవలు నిరంతరంగా, సమర్థవంతంగా కొనసాగాలని సంబంధిత మునిసిపల్, సచివాలయ సిబ్బందికి కమీషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్థానిక నాయకులు, ప్రజలతో మాట్లాడి రోజువారీగా పురపాలక సంఘం అందిస్తున్న సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను, తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఖాళీ స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, మురుగు కాలువలను శుభ్రపరిచి కాలువలలో నీరు వెళ్ళేలా పారిశుధ్య పనులను పరిశీలించారు. కమీషనర్ వెంట అసిస్టెంట్ ఇంజనీర్ మాధవ, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# లూయిస్ బ్రెయిలీ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 6)

వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ వర్ధంతి సందర్భంగా మంగళవారం వికలాంగ హక్కుల వేదిక కార్యాలయంలో వద్ద వికలాంగుల హక్కుల వేదిక కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు వేగినేటి వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, కనిగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వివి మనోహర్ రావు ,కనిగిరి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఐవి నారాయణ , ప్రముఖ కాంట్రాక్టర్ తూము వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ఆశ్రయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు , కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకూ ప్రత్యేక పాఠశాలలో ఏర్పాటుచేసి చదువుకునేందుకు కృషి చేస్తుందన్నారు, ది వేముల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు ఏపీఎస్ ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు, విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు తెలుగుదేశం ప్రభుత్వం కాలంలోనే సాధ్యమైందన్నారు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో ప్రతి నెల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు, కనిగిరి నియోజకవర్గంలో దివ్యంగుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఉగ్ర కృషి చేస్తున్నారన్నారు, కనిగిరి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ సురేష్ రెడ్డి ఆర్థిక సహకారంతో 200 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు, నువ్వు బ్రెయిలీ వర్ధంతి సందర్భంగా హాజరైన వారికి ప్రముఖ కాంట్రాక్టర్ తూము వెంకట కృష్ణారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమంలో కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు సాదు తిరుపతిరావు, ప్రజా హక్కుల వేదిక నాయకులు బత్తుల సునీల్,వికలాంగుల హక్కుల వేదిక నాయకులు వేముల మైనర్ బాబు, శ్రీరామ లక్ష్మి, బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రవణమ్మ,, వెంకటసుబ్బయ్య, దళిత హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి గోనా దానయ్య, తదితరులు పాల్గొన్నారు, ముందుగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# నూతన హంగులతో ఎస్పీ కార్యాలయం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 6)

నూతన జిల్లా మార్కాపురం ఎస్పీ కార్యాలయంలో అభివృద్ధి పనులు చక చకా జరుగుతున్నాయి. ఇన్నాళ్లు సబ్ డివిజన్ స్థాయి కార్యాలయం కాస్త జిల్లా ఎస్పీ కార్యాలయం కావడంతో దానికి తగినట్టుగా కార్యాలయాన్ని అధికారులు ముస్తాబు చేస్తున్నారు. నూతన బోర్డులు కొత్త దారులు, కొత్త భవనాలు ఇలా అనేకం నిర్మిస్తున్నారు.